



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 167 | గురువారం 04 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## పుతిన్ భారత్ పర్యటనలో
# భారీ మిలటరీ ఒప్పందం!

**- డ్యూమా ఆమోద ముద్ర**



మాస్కో - సూర్య వాస్తవం, డిసెంబర్ 03

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ నెల 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో భారత్‌తో కుదుర్చుకునే కీలకమైన మిలటరీ ఒప్పందానికి రష్యా పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. ఇరు దేశాల ప్రభుత్వాల మధ్య రెసిప్రోకల్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ లాజిస్టిక్ సపోర్ట్ (ఆర్ఇఎల్ఓఎస్) ఒప్పందంపై ఈ ఏడాది ఫిబ్రవరి 18న సంతకాలు జరిగాయి. ప్రధాని మిఖాయిల్ మిషుస్టిన్

- మిగతా 2లో..

## డీ.కే. శివకుమార్‌ను ఢిల్లీకి వెళ్లనీయండి,
# ఎవరైనా అడ్డు చెప్పారా: సిద్ధరామయ్య

- ఢిల్లీకి డీ.కే. శివకుమార్, మంగళూరుకు సిద్ధరామయ్య పయనం
- అధికారిక ఆహ్వానం అందనిదే తాను ఢిల్లీకి వెళ్లనని సిద్ధరామయ్య స్పష్టీకరణ
- అధిష్ఠానం నుంచి ఆదేశాలు ఉండే కే.సీ. వేణుగోపాల్ ద్వారా తెలియజేసేవారని వ్యాఖ్య

బెంగళూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 03

కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీ.కే. శివకుమార్ "ఢిల్లీ వెళితే వెళ్లనివ్వండి. ఎవరైనా అడ్డు చెప్పారా?" అని ఆయన అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై గత కొద్దికాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ చర్చకు ముగింపు పలకాలని భావించినప్పటికీ, చర్చ మాత్రం ఆగడం లేదు.



ఈ నేపథ్యంలో డీ.కే. శివకుమార్ మరోసారి ఢిల్లీకి వెళ్లారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. అధికారిక ఆహ్వానం

- మిగతా 2లో..



## 2030 నాటికి 200 నౌకలతో భారత నౌకాదళం

- విశాఖలో ఫిబ్రవరి 18న ఐఎఫ్ఆర్
- ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- 137 దేశాలకు ఆహ్వానం
- తూర్పునౌకాదళం వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

2లో



## అమరావతిలో నేడు గిరిజన సంస్కృతుల సమ్మేళనం..

- హాజరు కానున్న సీఎం, కేంద్ర మంత్రి, డిప్యూటీ సీఎం
- అమరావతి వేదికగా జాతీయ గిరిజన ఉత్సవాలు 'ఉద్భవ్-2025'
- తొలిసారిగా ఈ వేడుకలకు ఆతిథ్యం ఇస్తున్న ఆంధ్రప్రదేశ్
- మూడు రోజుల పాటు కేఎల్ యూనివర్సిటీలో సాంస్కృతిక కార్యక్రమాలు - కృష్ణ జింక 'క్రిష్'ను మస్కట్‌గా ప్రకటించిన నిర్వాహకులు

2లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు
# ప్రధానికి ఆహ్వానం

- ప్రధాని మోదీతో రేవంత్, భట్టి భేటీ...
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన తెలంగాణ బృందం
- మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీని కూడా సదస్సుకు ఆహ్వానిస్తున్న సర్కార్

హైదరాబాద్- సూర్య వాస్తవం, డిసెంబర్ 03

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు తాజాగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించతలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు హాజరు కావాలని ప్రధానిని వారు సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి



విక్రమార్క.. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయ్యారు. రాష్ట్రానికి

- మిగతా 2లో..



## అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలి

- జన సైనికులకు కీలక సూచనలు చేసిన పవన్ కల్యాణ్
- గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు
- ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్
- అంతర్గత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఉండాలని సూచన

2లో

## వ్యవసాయ రంగం బలోపేతానికి
# పంచసూత్రాలు..

- గత పాలనను సరిదిద్దుతాం: సీఎం చంద్రబాబు
- 'రైతన్నా.. మీ కోసం' సభలో సీఎం ప్రసంగం
- అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు ఉండవని వెల్లడి
- ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు



- మిగతా 2లో..

అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 03

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, రైతు ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం 'పంచసూత్రాల'ను అమలు చేస్తున్నామని, ప్రతి రైతు వీటిని ఆచరించి లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. 'రైతన్నా... మీ కోసం' సభలో ప్రసంగించిన ఆయన, గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. గత ఐదేళ్లలో జరిగిన భూ అవకతవకలను, ల్యాండ్ గోల్మాల్‌ను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించానని చంద్రబాబు తెలిపారు. తమకు నచ్చిన భూములు ఇవ్వని వారిని 22-ఏ జాబితాలో పెట్టి వేధించారని, వాటన్నింటినీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు. నాటి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి కూటమి ఏర్పడిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,

- మిగతా 2లో..



## ఉప ముఖ్యమంత్రి గారూ,
# మీకు ఇది సబబు కాదు

- పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలపై వైఎస్ షర్మిల
- అన్నదమ్ముల్లా ఉంటున్న రాష్ట్రాల మధ్య వైషమ్యాలు సరికాదన్న షర్మిల
- తెలంగాణ వారి దిష్టి తగిలిందనడం బాధాకరమని వ్యాఖ్య
- కొబ్బరి పంటకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టక దిష్టి మీదకు తోసేయడం ఏమిటని ప్రశ్న

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# పుతిన్ భారత్ పర్యటనలో భారీ మిలటరీ ఒప్పందం!

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదముద్ర కోసం దీన్ని గత వారం డ్యూమా (పార్లమెంట్ దిగువ సభ)కు పంపారు. "భారత్‌తో మన సంబంధాలు చాలా వ్యూహాత్మకం గా, సమగ్రంగా వుంటాయి. వాటికి మనం విలువ ఇస్తాం. ప్రస్తుత ఒప్పందాన్ని ధ్రువీకరించడం మన సంబంధాల అభివృద్ధిలో మరొక మైలురాయి." అని డ్యూమా స్పీకర్ వ్యశ్చెవ్ వొలొదిన్ ప్లీనరీ సమావేశంలో వ్యాఖ్యానించారు.

# డీ.కే. శివకుమార్‌ను ఢిల్లీకి వెళ్లనీయండి, ఎవరైనా అడ్డు చెప్పారా: సిద్ధరామయ్య

(మొదటి పేజీ తరువాయి)

అందిన తర్వాత తాను దేశ రాజధానికి వెళతానని ఆయన స్పష్టం చేశారు.

ఢిల్లీ పర్యటనలో భాగంగా డీ.కే. శివకుమార్ ఓ వివాహానికి హాజరు కావడంతో పాటు పార్టీ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. డీ.కే. శివకుమార్ ఢిల్లీకి పయనమవ్వగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళూరుకు చేరుకున్నారు. అదే కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత కే.సీ. వేణుగోపాల్ పాల్గొన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రితో కలిసి భోజనం చేశారు. అయితే, ఈ సందర్భంగా తాము రాజకీయాలపై చర్చించలేదని సిద్ధరామయ్య మీడియాకు తెలిపారు. డీ.కే. శివకుమార్ ఢిల్లీ పర్యటనపై మీడియా ప్రశ్నించగా, ఆయన వెళితే వెళ్లనీయండని, తనను పిలిచినప్పుడు వెళతానని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. తనను ఆహ్వానించలేదు కాబట్టి వెళ్లలేదని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగే సమావేశానికి సంబంధించి పార్టీ హైకమాండ్ నుంచి ఏమైనా ఆదేశాలు ఉంటే కే.సీ. వేణుగోపాల్ ద్వారా తెలియజేసేవారని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ప్రధానికి ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా మరికొందరు కేంద్ర మంత్రులను, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలిసి సదస్సుకు ఆహ్వానించనున్నారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో కలిసిన రేవంత్ రెడ్డి, గ్లోబల్ సమిట్‌కు తప్పకుండా హాజరు కావాలని కోరారు. తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచానికి చాటేలా ఈ సదస్సును విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది.

# వ్యవసాయ రంగం బలోపేతానికి పంచసూత్రాలు..

(మొదటి పేజీ తరువాయి)

తల్లికి వందనం, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, దీపం-2.0 కింద మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలను వివరించారు. సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై ఒక్క గుంత కూడా లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయమే రాష్ట్రానికి బలమని, పోలవరం పూర్తిచేసి, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందిస్తామని చెప్పారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు పంటల సరళిని మార్చుకోవాలని, అంతర పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# కనేకల్ ఇంటి స్థలాల సమస్యపై ప్రభుత్వాలను విమర్శించిన సీపీఐ

**- మండల కార్యదర్శి ఎం. గౌస్ పీర్**

**కనేకల్- సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** కనేకల్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి ఎం. గౌస్ పీర్ ప్రభుత్వాల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనేకల్ పట్టణంలోని సర్వే నంబర్లు 40, 41లకు సంబంధించిన ఇంటి స్థలాల పంపిణీ సమస్యపై గత 20 ఏళ్లుగా పేదలు ఎటు తిరిగినా న్యాయం జరగలేదని ఆయన వ్యాఖ్యానించారు.గౌస్ పీర్ వివరించినట్టు2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కనేకల్ పట్టణంలో సీలింగ్ భూములు కొనుగోలు చేసింది. అనంతరం 2008లో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఈ భూముల్లో ఇంటి పట్టాలు మంజూరు చేసినా, మౌలిక వసతుల లేనీ చో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేకపోయారని తెలిపారు.

తర్వాత ఏర్పడిన టీడీపీ ప్రభుత్వ కాలంలో కూడా పేదలకు కొత్తగా ఎలాంటి ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వలేదని గౌస్ పీర్ ఆరోపించారు.అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా "అధికారంలోకి వస్తే గ్రామాల్లో ఇంటి స్థలాలు, పట్టణాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాము" అని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్వ వైఎస్సార్ ప్రభుత్వ కాలంలో మంజూరు చేసిన డీ-ఫారమ్ పట్టాలను రద్దు చేసి, ఒకటి,ఒకటిన్నర సెంట్లు భూములు ఇచ్చి బాధ్యత నుండి తప్పుకున్నారని మండిపడ్డారు.ప్రస్తుత ప్రభుత్వం గురించిన వ్యాఖ్యల్లో ఆయన మరింత పదును పెట్టారు.టిడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు, ఇళ్ల నిర్మాణానికి ?4 లక్షల సహాయం అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా హామీ అమలు కాలేదని గౌస్ పీర్ విమర్శించారు.ఇటీవల సిపిఐ పోరాటాల తరువాత గ్రామ వార్డు సచివాలయాల్లో ఇంటి స్థలాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించినప్పటికీ, 2020లో మంజూరు చేసిన పాత ఇంటి పట్టాలు రద్దయ్యాయని అధికారులు చెప్పడం పేదలను తీవ్రంగా ఆందోళనకు గురి చేస్తోందని అన్నారు."ఇలాంటి అబద్ధపు వాగ్దానాలు చేస్తూ పేదలను మోసం చేసే ప్రభుత్వాలు పేదల ఉసురు తగిలి కొట్టుకుపోతాయి" అంటూ గౌస్ పీర్ హెచ్చరించారు.మండల కార్యదర్శి ఎం. గౌస్ పీర్‌తో పాటు ఇంటి స్థలాల లబ్ధిదారులుతిప్పేస్వామి, కే. ఖాసీం, ఆసిఫ్ రహీం, బి. శర్మాస్, బి. భాగ్యమ్మ, షాహిదా, ఆఫ్ఘన్ షాహినా, బి. పద్మ, తిప్పమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 2030 నాటికి 200 నౌకలతో భారత నౌకాదళం

- విశాఖలో ఫిబ్రవరి 18న ఐఎఫ్ఆర్
- ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- 137 దేశాలకు ఆహ్వానం
- తూర్పునౌకాదళం వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

**గ్రేటర్ విశాఖ - సూర్య వాస్తవం, డిసెంబర్ 03**

భారత నౌకాదళం అధునాతన దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పుడు యుద్ధం సంభవించినా సిద్ధంగా ఉందని, తీర భద్రతలో నిర్ణయాత్మక పాత్రను పోషిస్తోందని తూర్పు నౌకాదళం వైస్ అడ్మిరల్ (కమాండింగ్ ఇన్ చీఫ్) సంజయ్ భల్లా వెల్లడించారు. భారత నౌకాదళంలో 150 వరకూ యుద్ధ నౌకలుండగా ప్రస్తుతం మరో 51 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మొత్తంగా 2030కి 200 నౌకలతో భారత నౌకాదళం మరింత శక్తివంతంగా మారనుందని తెలిపారు. విశాఖలోని నేవల్ డాక్‌యార్డులో ఐఎన్ఎస్ హిమగిరి యుద్ధనౌకపై నౌకాదళ ఉన్నతాధికారులతో కలిసి బుధవారం సంయుక్తంగా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వైస్ అడ్మిరల్ మాట్లాడారు. 2026 ఫిబ్రవరి 18న విశాఖలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) నిర్వహించేందుకు భారత నౌకాదళం ఏర్పాట్లు చేస్తోందన్నారు. దేశంలో పాల్గొనాలని 137 దేశాలకు ఆహ్వానం పంపామని, ఇప్పటివరకూ 61 దేశాలు పాల్గొనేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయని చెప్పారు. భారత నౌకాదళం నుంచి 23 యుద్ధనౌకలు, 2 ఎయిర్ క్రాఫ్ట్‌లు విన్యాసాల్లో భాగస్వామ్యం అవుతాయన్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐఎఫ్ఆర్‌కు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. 2001లో మొదటిసారిగా ఐఎఫ్ఆర్‌ను నౌకాదళం ప్రారంభించిందని, 2016లో విశాఖలో నిర్వహించామని, 2026లో మరలా విశాఖే కేంద్రంగా ఐఎఫ్ఆర్ జరుగుతుందని వివరించారు. నేవీ డే ఉత్సవాలు బుధవారం కేరళలోని తిరువనంతపురంలో ప్రారంభమయ్యాయని, వారం రోజుల పాటు వాటిని నిర్వహిస్తామని తెలిపారు.

**తూర్పునౌకాదళం అత్యంత కీలకం**

2025లో భారత నౌకాదళం ఆరు యుద్ధనౌకలను కమిషనింగ్ చేయగా వాటిలో రెండింటిని తూర్పు నౌకాదళానికే కేటాయించడం విశేషమని సంజయ్ భల్లా అన్నారు. ఐఎఫ్ఆర్ సహా మరో రెండు ఈవెంట్లను విశాఖ ఆర్‌కె బీచ్, నావికా దళంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. విశాఖ కేంద్రంగా మిలాన్ %-% 2026 విన్యాసాలు ఫిబ్రవరి 17 నుంచి 26 వరకూ జరగనున్నాయన్నారు. ఫిబ్రవరి 19న సాయంత్రం సిటీ పరేడ్ కార్యక్రమం ఆర్‌కె బీచ్‌లో ఉంటుందని, ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సుమారు ఆరు లక్షల మంది ప్రజలు దీంట్లో పాల్గొనే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్ నేవీ కూడా పాల్గొంటుందన్నారు. ఐఎఫ్ఆర్ విన్యాసాలకు పాక్, చైనాకు ఆహ్వానం లేదని తెలిపారు. ఫిబ్రవరి 20న నేవల్ సింపోజియం నిర్వహిస్తున్నామన్నారు.

**భోగాపురం ఎయిర్‌పోర్టుతో నిమిత్తం లేకుండా ఐఎన్ఎస్ డేగా నిర్వహణ**

ఐఎన్ఎస్ డేగాను మిలటరీ హెలికాప్టర్‌ల రాకపోకలకు ప్రత్యేకంగా వినియోగించనున్నట్లు తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, సివిలియన్స్ ఆ విమానాశ్రయాన్ని వినియోగిస్తారని స్పష్టం చేశారు. ట్రైనింగ్, అటాక్స్ కార్యకలాపాలు అన్నీ ఐఎన్ఎస్ డేగాలో చేపడతామన్నారు.

# అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలి

- జన సైనికులకు కీలక సూచనలు చేసిన పవన్ కల్యాణ్
- గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు
- ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్
- అంతర్గత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఉండాలని సూచన

**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 03**

జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు.

పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

# ఉప ముఖ్యమంత్రి గారూ, మీకు ఇది సబబు కాదు

- పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలపై వైఎస్ షర్మిల
- అన్నదమ్ముల్లా ఉంటున్న రాష్ట్రాల మధ్య వైషమ్యాలు సరికాదన్న షర్మిల
- తెలంగాణ వారి దిష్టి తగిలిందనడం బాధాకరమని వ్యాఖ్య
- కొబ్బరి పంటకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టక దిష్టి మీదకు తోసేయడం ఏమిటని ప్రశ్న

**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 03**

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లనే కోనసీమలో కొబ్బరితోటలు ఎండిపోయాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. అన్నదమ్ముల్లా ఉంటున్న రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం ఉప ముఖ్యమంత్రిగా మీకు సబబు కాదని పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. "కోనసీమ కొబ్బరికి తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడటం బాధాకరం. ఇలాంటి మాటలు ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చ గొట్టడమే. ఇది పవన్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి. అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య మళ్ళీ ప్రాంతీయ విద్వేషాలను నింపొద్దు" అని ఆమె పేర్కొన్నారు.

శంకరగుప్తం డ్రెయిన్‌కు ఇరువైపులా గట్లు, డ్రెడ్జింగ్ నిర్మాణాలకు పట్టింపు లేకపోతే, సముద్రం నుంచి పైకొస్తున్న ఉప్పు నీళ్లతో లక్షల సంఖ్యలో చెట్లు కూలిపోయాయని, దీనికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని ఆమె ఆరోపించారు. దీనిని దిష్టి మీద రుద్దడం సరికాదని అన్నారు. "మూఢ నమ్మకాలను అడ్డంపెట్టుకుని ప్రజలను కించపరచడం ఉప ముఖ్యమంత్రిగా మీకు సబబు కాదు. కోనసీమ కొబ్బరిచెట్టుపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఉప్పునీటి ముప్పును తప్పించండి. కొబ్బరి రైతుల కష్టాలకు తక్షణ పరిష్కారం చూపండి. రూ.3,500 కోట్లు వెంటనే కేటాయించి పనులు మొదలు పెట్టండి" అని ఆమె పేర్కొన్నారు.

# అమరావతిలో నేడు గిరిజన సంస్కృతుల సమ్మేళనం..

- హాజరు కానున్న సీఎం, కేంద్ర మంత్రి, డిప్యూటీ సీఎం
- అమరావతి వేదికగా జాతీయ గిరిజన ఉత్సవాలు 'ఉద్భవ్-2025'
- తొలిసారిగా ఈ వేడుకలకు ఆతిథ్యం ఇస్తున్న ఆంధ్రప్రదేశ్
- మూడు రోజుల పాటు కేఎల్ యూనివర్సిటీలో సాంస్కృతిక కార్యక్రమాలు - కృష్ణ జింక 'క్రిష్'ను మస్కట్‌గా ప్రకటించిన నిర్వాహకులు


**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 03**

జాతీయ స్థాయి గిరిజన విద్యార్థుల సాంస్కృతిక వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేదికగా నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎంఆర్ఎస్) విద్యార్థుల కోసం నిర్వహించే 'ఉద్భవ్-2025' వేడుకలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఈ జాతీయ స్థాయి ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి కావడంతో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసింది. అమరావతిలోని కేఎల్ యూనివర్సిటీలో ఈరోజు నుండి మూడు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ 6వ జాతీయ స్థాయి ఈఎంఆర్ఎస్ సాంస్కృతిక ఉత్సవాలలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన విద్యార్థులు తమ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ఒకే వేదికపై ప్రదర్శించనున్నారు. వారి ఆటపాటలతో అమరావతిలో సందడి నెలకొననుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ హాజరుకానున్నారు. ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొంటారు. ఈ పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా కృష్ణ జింకను మస్కట్‌గా ఎంపిక చేసి, దానికి 'క్రిష్' అని నామకరణం చేశారు.

# ఇక నుంచి మీ మొబైల్ -మీ ఇంటికి

- అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ వినూత్న ప్రజా సేవా కార్యక్రమానికి శ్రీకారం
- మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రజల ఇంటి వద్దకే పోలీసులు అందజేసేలా కార్యాచరణ

**అనంతపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 03**




ప్రజల సేవలో నూతన ఆవిష్కరణలకు పునాదులు వేస్తూ అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ "మీ మొబైల్ - మీ ఇంటికి" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను చాట్‌బోట్, సీఈఐఆర్ ద్వారా ఫిర్యాదులను స్వీకరించి వాటిని గుర్తించి, యజమానులకు నేరుగా వారి గృహాల వద్దకు వెళ్లి అందజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ ట్రాకింగ్ పద్ధతుల సహాయంతో పోలీస్ బృందాలు గుర్తించిన మొబైల్ పరికరాలను సంబంధిత యజమానులకు పారదర్శకంగా, వేగంగా తిరిగి అందజేయనున్నారు. ప్రజలకు పోలీస్ స్టేషన్‌కు పలుమార్లు రావాల్సిన అవసరం లేకుండా, సేవలను ఇంటివద్దకే తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..."ప్రజల భద్రతతో పాటు వారి ఆస్తి రక్షణ కూడా మా బాధ్యత. ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు తిరిగి అందజేయడానికి ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉండకూడదు. అందుకే 'మీ మొబైల్ %-% మీ ఇంటికి' సేవను ప్రారంభిస్తున్నాం." అని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పోలీసుశాఖ భవిష్యత్తులో కూడా సాంకేతికత ఆధారిత ప్రజాసేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.

## మాజీ సర్పంచ్ రామలింగయ్యను పరామర్శించిన మారెడ్డి రామ్ రెడ్డి





**వేంపల్లి– సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** వేంపల్లి మండల పరిధిలోని అమ్మవారి శాల వీధిలో నివాసముంటున్న మాజీ సర్పంచ్ ఆర్. రామలింగయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బి.టెక్ రవి కుమారుడు, యువ నాయకులు మారెడ్డి రామ్ రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రామలింగయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రామ్ రెడ్డి , వారికి అందుతున్న వైద్య చికిత్స వివరాలపై కుటుంబ సభ్యులతో ఆరా తీశారు. రామలింగయ్య త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యం సాధించి, తిరిగి సాధారణ స్థితికి చేరుకోవాలని ఈ సందర్భంగా రామ్ రెడ్డి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల కన్వీనర్ రామునిరెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు నామవేమకుమార్ అలాగే టిడిపి కార్యకర్తలు మహమ్మద్, తక్కల షరీఫ్, డక్క రమేష్ భాస్కర్, రమణ, పాల్గొన్నారు.


## బోగేశ్వర స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభం

### - 41 రోజులపాటు అన్నదాన కార్యక్రమం



**పామిడి– సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** పామిడి మండల కేంద్రంలోని శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఈ ఏడాదికూడా భక్తిపూర్వకంగా ప్రారంభించారు. డిసంబర్ ఒకటవ తేదీన నుండి దాతల సహకారంతో వార గురుస్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి చీమల రాము, రమణ, బాబు, సురేంద్ర తెలియజేశారు. ఉదయం స్వామివారికి గంగపూజ, పంచా మృతాభిషేకం, మంత్రపుష్పం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు విచ్చేసే ఏ మాల వేసిన దీక్షాపరుల సౌకర్యార్థం, భోగేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి వచ్చే 41 రోజుల పాటు ప్రతిరోజూ మధ్యాహ్నం 12:30 గంటలకు నిత్య అన్నదానం నిర్వహించనున్నట్టు వార గురుస్వామి వారు తెలియజేశారు. అన్నదానానికి ఇచ్చే భక్తాదులో వారా స్వామిని సంప్రదించవలసిందిగా కోరుతున్నామన్నారు. సెల్ : 9642138433, 9866932179, 9705611281, 9949741574.

## 12న కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని 12వ తేదీ కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి లక్ష్మీదేవి, ఆర్ లక్ష్మీదేవి పులివెందుల ప్రాజెక్టు కార్యదర్శి సి సలీమా లుతెలిపారు .పులివెందుల గఫూర్ డ్రైవింగ్ స్కూల్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి కార్మికులు అనేక రకాల కష్టాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు .గత ప్రభుత్వంలో 42 రోజులపాటు పెద్ద ఎత్తున సమ్మె నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. సమ్మె ఫలితంగా మినీ అంగన్వాడీ లను మెయిన్ వర్కర్లుగా మార్చారని, సెల్లులిస్తున్నారని తెలిపారు. దహన సంస్కారాలకు డబ్బులు ఇచ్చే విధంగా జీవో వచ్చిందన్నారు. అంతే కాకుండా అర్హులైన వారందరికీ ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు .అదే తరుణంలో అంగన్వాడి వర్కర్స్ కు మినిమం 26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాప్ల పేరుతో వర్కలను వేధించడం తగదని గుర్తు చేశారు. రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు. వేతనాల పెంపు తదితర సమస్యల మీద 12వ తేదీ కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు

# రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి నీటి బొట్టు విలువైనదే
- డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేసుకోండి
- జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం
- ప్రతి ఎకరాకు నీరు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం, డిసెంబరు 03:** రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతన్నలకు అన్ని విధాల ప్రభుత్వం చేయూతను అందిస్తోందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి నియోజవర్గంలోని నల్లమాడ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో.. బుధవారం ప్రభుత్వం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టి పంచ సూత్రాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకొని బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం రాయితీతో అందించే డ్రిప్పు స్ప్రింకర్లు తో బిందు సేద్యాన్ని అలవాటు చేసుకుని సేంద్రీయ పద్ధతుల్లో కాలానికి తగిన డిమాండు ఉన్న పంటలు సాగు చేసుకోవాలని కోరారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తూ సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సత్యసాయి జిల్లాలో పీఎం ధన ధ్యాన కృషి యోజన పథకాన్ని తీసుకొచ్చి ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పంట సాగు రైతులకు మేలైన దిగుబడులు సాధించే విధంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన సాంకేతిక విధానాన్ని అలవాటు చేసుకోవాలని అధిక పంట దిగుబడి సాధించేలా రైతులు ముందుకు రావాలని కోరారు. 2029 నాటికి రాష్ట్రంలో 15% జిడిపి అభివృద్ధి సాధించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్నారని అందుకు తగిన విధంగా నీటి యాజమాన్య పద్ధతులు నీటి కుంటలు చెరువులు రిపేరి ,చెక్ డాములు నిర్మాణ చేపట్టుకోవాలని సూచించారు. సత్య సాయి జిల్లాలో రైతులు చిక్కుడు మల్బరీ బొప్పాయి పూల సాగు కాయగూరల పెంపకం ఎక్కువగా చేపట్టాలని కోరారు. అంతేకాకుండా పంటల్లో అంతర్ పంటలు కూరగాయల సాగు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అధిక ఆదా యాన్ని పొందవచ్చని తెలిపారు.

సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏటా 20,000 మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడుదలగా 46 లక్షల 85 వేల మంది రైతులకు 6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. సత్య సాయి జిల్లాలో 2 లక్షల 65 వేల మంది రైతులకు రూ.178.76 కోట్లు రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 44,348 రైతులకు రూ.62.87 కోట్లు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. నల్లమాడ మండలంలోనే 16652 మంది రైతులకు రూ.11కోట్ల 66 లక్షలు రైతు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసినట్లు వెల్లడించారు. మనది వ్యవసాయాధారిత దేశమని సుమారు 60 శాతం మంది రైతులు వీటిపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ వంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. నేడు రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించడానికి రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న ఉద్దేశ్యంతో రైతున్నా మీ కోసం కార్యక్రమం ద్వారా పంచ సూత్రాల కార్యక్రమాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇందులో నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు , అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి వాటిపై ప్రభుత్వం దృశ్య సాధించి దేశానికి రైతే రాజు చేయాలనే సంకల్పం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పాలన సాగుతోందన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100% సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింకర్లు ఇతర రైతాంగానికి 90% రైతుతో అందిస్తోందన్నారు. సబ్సిడీపై మేలైన వంగడాలు ఎరువులు అందించి రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేలా మెరుగైన సాగునీటి విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం హంద్రీనీవా వంటి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయంలో రైతుకు పంట ఖర్చులు తగ్గించే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి మండలానికి ఒక డ్రోన్ సౌకర్యం తో పంటలకు మందు పిచికారి ఎరువులు వేసే పద్ధతిని తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా రైతులు సీజనకు తగ్గట్టుగా పంటల సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. అధిక లాభాలు వస్తున్న మల్బరీ పూల సాగు పండ్ల తోటలు వాణిజ్య పంటలు సాగు చేసుకోవాలని రైతాంగాన్ని కోరారు. నల్లమాడ మండలం చెరువు వాండ్లపల్లికి చెందిన మహిళా రైతు వనజ ఎకరా మల్బరీ సాగు ద్వారా 23 రోజుల్లో లక్ష 40వేలు ఆదాయాన్ని పొంది ఇందులో రూ. 20వేలు ఖర్చులకు పోను మిగతా రూ.1,20,000 ఆదాయాన్ని సాధించినట్లు ఈ సందర్భంగా మహిళా రైతు ఈ సమావేశంలో చెప్పిన విషయాన్ని మిగతా రైతులు ఆచరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. రైతులు ఒకే పంటను సాగుచేసి నష్టపోద్దని డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేసి చీడలు రాకుండా ఇందులో పంట దిగుబడి లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారుల సూచనలను పాటించాలని కోరారు. అదేవిధంగా ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేసుకోవాలని పంట నష్టపోతే భీమా పరిహారం పొందే అవకాశం ఉందన్నారు.



అనంతరం కార్యక్రమంలో రైతుల సమస్యల పై అద్భుతంగా మాట్లాడిన దొన్నికోటకు చెందిన రైతు కేశవరెడ్డి , మహిళ రైతు వనజ ను కలెక్టర్ శ్యాంప్రసాద్ మరియు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ భారతి , సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, పశుసంవర్ధక అధికారి శుబదాస్, ఉద్యానవనధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి అధికారి సుదర్శన్, తహసిల్దార్ మనోజ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల నాయకులు శివశంకర్, నర్సింహులు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలను ముంచిన కూటమి ప్రభుత్వం



**వేంపల్లి– సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదని, రైతన్నలను నిండా ముంచిన ప్రభుత్వమని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమిపాలనలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా తయారైందని ఆవేదన వెలిబుచ్చారు. అరటి ,చీని ,నిమ్మ, మామిడి, మిర్చి ,పొగాకు, టమోటా, ఉల్లి, పువ్వులు ఇలా రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు .అడిగే వారు లేరు. కొనేవారు లేరు .ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉలుకు పలుకు లేకుండా ఉంది.

సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టడం జరిగింది. పావలా వడ్డీ పథకానికి పాడే కట్టడం జరిగింది. పంటల బీమా పథకం అమలు కావడం లేదు. సకాలంలో ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదు. సబ్సిడీ విత్తనాలు సకాలంలో అందించడం లేదు. డ్రిప్ ఇరిగేషన్ పథకం నామ మాత్రమే. ఎరువుల ధరలు అమాంతంగా పెరిగాయి. యూరియా కొరత వెంటాడుతోంది. అన్నదాత సుఖీభవ పథకం పంచ పాండవులు మంచం కోళ్లలా తయారైంది. 2024 ూ25 ఆర్థిక సంవత్సరంలో అమలుకు నోచుకోలేదు. ప్రతి ఏడాది ప్రతి రైతు కుటుంబానికి 20వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని మేనిఫెస్టోలో చెప్పి అధికారంలోకి వచ్చాక రూ.6000 కోత పెట్టడం జరిగింది. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అన్వయించడం లేదు. పండించిన పంటకు గిట్టు గిట్టుబాటు ధర కల్పించు చంద్రన్నా అని రైతులు మొత్తుకుంటూ ఉంటే దానిని విస్మరించి పంచ సూత్రాలు బోధిస్తానని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.




## స్వామిత్వ స్కీమ్‌తో మెరుగైన సేవలు

### - సిబ్యాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి – సూర్య వాస్తవం, డిసెంబర్ 03 :** రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి సారథ్యంలో ఎంపీడీవో సురేష్ మాట్లాడుత కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ స్కీమ్ అనేది, గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకం. ఇది సామాజిక-ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహించడానికి కేంద్ర-రంగ పథకంగా 2020 ఏప్రిల్ 24న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఆస్తి సర్వే కార్యక్రమం గురించి గ్రామ ప్రజలకి వివరిస్తున్నారు. స్వామిత్వ మ్యాపింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్వామిత్వ కార్యక్రమం పేదలకు ఒక వరం. ఈ పథకం ఆశ సరిహద్దును కచ్చితంగా గుర్తించడానికి, యజమాని హక్కును స్థాపించడానికి. ప్రధాన లక్ష్యంగా గ్రామాలను నివసితులకు ఆస్తుల క్రమబద్ధమైన డాక్యుమెంటేషన్ యాజమాన్య వివాదాలను పరీక్షించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం స్వామిత్వ గురించి గ్రామ నివాసితులకి ఆస్తి హక్కుల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్యాల గ్రామపంచాయతీ సెక్రటరీ. వెంకటేశ్వర్లు , సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్‌లో, గ్రామ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు తదుపరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవంలో
# పాల్గొన్న కూటమి నాయకులు



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 3:**బుధవారం వేంపల్లిలో అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం అంగరంగ వైభవంగా భక్తి ప్రాపత్తులతో జరిగింది. ఈ గ్రామోత్సవంలోని పూజకు పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కుమారుడు యువ నాయకుడు మా రెడ్డి రామ్ రెడ్డి మరియు వేంపల్లి మండల కన్వీనర్ రాముని రెడ్డి, స్టేట్ హౌసింగ్ డైరెక్టర్ బోరెడ్డి జగన్నాథరెడ్డి, బాలస్వామి రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్,పట్టణ అధ్యక్షుడు నామమేమకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వేంపల్లి మండల కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మణికంఠుని భక్తిశ్రద్ధలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రమణ పక్కల షరీఫ్, మహమ్మద్, డక్క రమేష్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వేంపల్లి చక్రాయపేట మండలాల్లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పర్యటన



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 3 :** వేంపల్లి, చక్రాయపేట మండలాల్లో ఏమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి గారు పర్యటించారు, మొదటగా వేంపల్లిలోని అమ్మవారిశాల నందు అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవం గురించి అడిగి తెలుసుకున్నారు, అనతరం ఇటీవల అనారోగ్యం బారినపడిన వేంపల్లి మాజీ సర్పంచ్ రామలింగయ్యను వారి నివాసం నందు పరమార్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అలాగే ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురైన చక్రాయపేట మండలానికి చెందిన తెలుగు దేశం పార్టీ మండల నాయకుడు పట్టెం అశోక్ కుమార్‌ను ఆయన స్వగృహంలో పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో జివి రమణ, ఏమి రెడ్డి, పోతిరెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

## భవిత దివ్యాంగుల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**- మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు**



**వేంపల్లె - సూర్య వాస్తవం, డిసెంబర్ 03 :**పిల్లలు దేశ భవిష్యత్తు అని, వారి ప్రతిభను వెలికితీసి సమాజంలో నిలదొక్కుకునేలా చేయడం మనందరి భాధ్యత అని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు తెలిపారు. బుధవారం అంత ర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్రంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం లోని చిన్నారులకు నిర్వాహకులు పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తూ వారిలో ఆనందాన్ని నింపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య, మార్గదర్శకత అందించడం తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ యశోద, రంగారెడ్డి, రంగయ్య, బాలాజీ , సుభాష్ , శంకర్, బాబు, విశ్వనాథ్, సుష్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పూల బక్స్‌ను పరామర్శించిన తులసి రెడ్డి

**వేంపల్లి- సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** వేంపల్లికు చెందిన పూల బక్స్ ఇటీవల కడపలో తన రెండు మోకాలి కీళ్లకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ బుధవారం పూలబక్స్‌ను పరామర్శించారు..

## షిరిడి సాయిబాబా
# ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించండి

**- దాతలు అందించే సహకారం**
**- భావితరాలకు స్ఫూర్తిదాయకం**



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** పులివెందుల పట్టణ పరిధిలో ప్రప్రథమంగా వెలసిన షిరిడి సాయినాధుని ఆలయ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలని ఆలయ ఛైర్మన్ కుప్పాల శ్రీరామ సుబ్బయ్య అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీరామ సుబ్బయ్య మాట్లా డుతూ... పులివెందులలోని పార్లపల్లి రోడ్డు నందు భక్తుల కోర్కెలు తీర్చే భగవానుడిగా పేరెన్నికగల షిరిడి సాయి నాధుని ఆలయంలో శాస్త్రం ప్రకారం సాంప్ర దాయాలను పాటిస్తూ భక్తుల సౌకర్యార్థం ఆలయ సుంద రీకరణ పనులను అధిక మొత్తంలో నిధులు వెచ్చించి అభివృద్ధి నిర్మాణ పనులను నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి గురువారం అన్నం పరబ్రహ్మ స్వరూ పంగా భావించి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు ఆలయ అభివృద్ధికి సహాయ సహ కారాలు అందించవలసినదిగా ఆలయ కమిటీ పిలుపు నిస్తోందని పేర్కొన్నారు. నేటి వరకు అన్నదాన కార్యక్రమాలకు,గురు పౌర్ణమి వేడుకలకు భక్తులు అందించే సహాయ సహకారాలు వెలకట్టలేనివని వారందరికీ సాయి నాధుడు అష్టైశ్వర్యాలను ఆయురారోగ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి చేయూతనందించే వారికి పేర్లతో కూడిన శిలాఫలకాలు, ప్రతి గురువారం కుటుంబ సభ్యుల పేర్లతో పూజలు , ఆలయంలో జరిగే కార్యక్రమాలకు ప్రత్యేక ఆహ్వానాలు అందించబడతాయని విరాళాలు అందిం చవలసిన వారు ఆలయ కమిటీని లేదా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య ఫోన్ నెంబర్‌ను 9440972499, సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి గ్రామోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 3 :**బుధవారం వేంపల్లిలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా ,భక్తి ప్రపత్తులతో జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వామి భజన ,అయ్యప్ప దీక్ష ,అయ్యప్ప మండల పూజా, గ్రామోత్సవం, శబరిమల యాత్ర ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. వేంపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాములు ఎంతో నిష్టతో గ్రామోత్సవం నిర్వహించడం హర్షనీయమన్నారు. వీరి శబరిమల యాత్ర ఫలప్రదం, జయప్రదం, శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు డాక్టర్ సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి ,కొండయ్య ,రామాంజనేయరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి ,నందిమండలం రాము ,రామ్మోహన్ రెడ్డి, రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రామలింగయ్యను పరామర్శించిన తులసి రెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 3 :**వేంపల్లి మేజర్ పంచాయతీ మాజీ గ్రామ సర్పంచ్, వృషభా చలేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ రాయవరం రామలింగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు బుధవారం రామలింగయ్యను పరామర్శించారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాలలో
# "రైతన్నా మీ కోసం కార్యక్రమం"

**లింగాల - సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు "రైతన్నా మీ కోసం కార్యక్రమం" సందర్భంగా లింగాల మండలంలోని 'ఇప్పట్ల రైతు సేవా కేంద్రాన్ని బుధవారం సందర్శించారు'. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలు విచ్చేసిన విద్యార్థులకు, రైతులకు వివరించారు. రైతు సేవా కేంద్రం యొక్క కార్యక లాపాలను విచ్చేసిన విద్యార్థులకు, రైతులకు వివరించారు. లింగాల ఇంచార్జ్ ఏపీ.సీ. ఎన్.ఎం జయనాయక్ ద్రవ జీవామృతం తయారు చేయు విధానం ప్రదర్శన చేసి విద్యార్థులకు రైతులకు వివరించారు.ఈ ద్రవ జీవామృతం శెనగ పంటల్లో పురుగు నివారణ కోసం ఉపయోగించు విధానం వివరించారు. ఈ "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకురాలు డాక్టర్ జయమ్మ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకల్లో ఎంపీ

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ అవినాష్ రెడ్డి**




**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** పులివెందల పట్టణ పరిధిలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం వైసిపి నాయకుడు నాదెండ్ల అబ్దుల్ ఖుద్దుస్ మేనకోడలు నూర్ ఏ చెస్మి వరుడు నజీర్ వలి వివాహవేడుకలకు ఎంపీ అవినాష్ రెడ్డి,మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ వైస్ చైర్మన్ హఫీజ్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,రాష్ట్ర నూరు బాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్ లుముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను నిండునూరేళ్లుఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అది పవిత్రమైనదని సూచిస్తూ ఆశీర్వచనాలు అందించారు అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి, వివాహ వేడుకల్లో పలువురుతో ఆప్యాయంగా పలకరిస్తూ గడిపారు. ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గండి వీరాంజనేయ స్వామికి
# పంచామృత అభిషేకం



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 3 :** శ్రీ గండి వీరాంజనేయ స్వామివారి హనుమత్ వ్రతం సందర్భంగా బుధవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయం లో బాలాలయంలో పంచామృత అభిషేకం,విశేష అలంకరణ, నివేదనలు అనం తరం స్వామి వారి యాగశాలలో ఉత్సవర్లకు విశేష అలంకారం చేసి విశ్వక్సేన పూజ,పుణ్యా వచనం పంపా కలశ,హనుమత్ కలశం ఆవాహన. అగ్నిప్రతిష్ట. మన్య సూక్త. పంచసూక్త. సుదర్శన. నరసింహ. పంచముఖ హనుమాన్ హోమం, సింధూర అర్చన, నాగవల్లి దళం తో తమలపాకులు సహస్రనామం, హనుమత్ వ్రత కథలు పూర్ణాహుతి, శాతముర్రై, స్వామి వారి మహా మంగళ హారతి. తీర్థ ప్రసాదం వినియోగం భక్తులందరూ కూడా స్వామివారి హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తిరుమల వేదపాఠశాల రామానుజా చార్యుల శిష్య బృందం మరియు ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరి,రాజా స్వాముల మాజీ చైర్మెన్ వెంకటస్వామి, ఆలయ కార్యనిర్వహణాధికారి జె.వెంకట సుబ్బయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యుల సలహాలు
# తీసుకొని త్వరగా కోలుకోవాలి



**వేంపల్లె - సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** వైద్యుల సలహాలు తీసుకొని త్వరగా కోలుకొని జన జీవనంలోకి రావాలని టిడిపి యువ నేత మొడొండు గౌస్ బాబా పేర్కొన్నారు. వేం పల్లెలోని గాంధీ రోడ్డులో నివాసం ఉన్న టిడిపి సీనియర్ మైనార్టీ నాయకుడు పూల అల్లాబక్షు ఇటివల మోకాలకు అపరేషన్ చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకొంటున్నాడు. ఈ విషయం తెలుసుకొని బుధవారం ఇంట్లో విశ్రా ంతి తీసుకొంటున్న మైనార్టీ నేత పూల అల్లాబక్షును టిడిపి యువనేత మొడొండు గౌస్ బాబా కలిసి పరామర్శించారు. అలాగే మోకాలుకు చెందిన ఆరోగ్య విషయాలపై పూల బక్షును అడిగి తెలుసుకున్నారు. వైద్యుల చెప్పిన సలహాలు తీసుకొని త్వరగా కొలుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో టిడిపి నేతలు జాకీరు హుసేన్, మాబు, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ కల్పనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన
- శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహణ



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం, డిసెంబర్ 03** అన్నమయ్య జిల్లా రాయచోటి రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మెప్మా-నిపుణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అభ్యర్థుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వినూత్న సంస్కరణలు అమలు చేస్తూ, ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థినీ-విద్యార్థులకు మౌలిక వసతులను అందిస్తోంది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చే అనేక పరిశ్రమలను స్థాపించి యువతకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది" అని తెలిపారు. అన్నమయ్య జిల్లా డీఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ, ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 15 కంపెనీలు పాల్గొంటున్నాయని, మొత్తం 600 మంది అభ్యర్థులు హాజరై ఇంటర్వ్యూలు ఎదుర్కొన్నారని వివరించారు. వెనుకబడిన ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలోని యువత ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పి.లక్ష్మీదేవి



మాట్లాడుతూ... అభ్యర్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని వృత్తిలో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించాలని పిలుపునిచ్చారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, మెగా జాబ్ మేళా నిర్వహణకు తమ సంస్థను వేదికగా ఎంచుకున్నందుకు ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేశారు. అభ్యర్థులు, కంపెనీ ప్రతినిధులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందించామని తెలిపారు. ఈ మేళాలో ఎంపికైన 270 మంది అభ్యర్థులకు ఆఫర్ లెటర్‌లు అందజేయడం విశేషం. కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్ జీ. రవి, నిపుణ ఆపరేషన్ మేనేజర్ కార్తీక్, అన్నమయ్య జిల్లా డిపిఎంయు మెప్మా సిబ్బంది, రాయచోటి-రాజంపేట-మదనపల్లి పురపాలక మెప్మా విభాగాల సిబ్బంది, ఇంజనీరింగ్ కళాశాల బోధనా-అబోధనా సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా



**కదిరి– సూర్య వాస్తవం, డిశంబర్ 3:** పలు కారణాల తో మరణించిన కదిరి మున్సిపల్ కార్మికులకు, పదవీ విరమణ పొందిన కుటుంబంలో ఒక్కరికి తక్షణమే ఉద్యోగాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ సంఘం నాయకులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్య క్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఏఐటీయూసీ నాయ కులు కార్యకర్తలు,కార్మికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో పనిచేస్తూ విధుల్లోనే మరణించిన కార్మికుల కుటుంబాలు చాలా కాలంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారికి ప్రభుత్వం ప్రకటించిన దయనీయ నియామకాలు కంపస్సిఒనాటే అప్పోయింట్మెంట్స్ ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా కష్టాల్లో జీవిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు అంశాన్ని దాటవేస్తున్నారని మండిపడ్డారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రిటైర్డ్ అయిన కార్మికుల కుటుంబాలలో ఒక్కరికి వెంటనే ఉద్యోగాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పరిహారం మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా కార్మికులకు భద్రతా చర్యలను బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు. నిరసనలో పాల్గొన్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై తమ బాధలను వ్యక్తం చేశారు.జిల్లా కార్యవర్గ సభ్యులు గుండ్రాల్ల నాగరాజు తంగేడుకుంట సూరి తాళ్లూరి రాజా జూటూరు శ్రీనివాసులు కొమ్ము శ్రీనివాసులు జి సి మహేశ్వరి జై గంగాదేవి కే అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ఐటీ ఆర్‌జియుకెటి ఆర్‌కె వ్యాలీలో
# క్వాంటం కంప్యూటర్‌పై వర్క్ షాప్



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 3 :** బుధవారం ఇడుపులపాయలో క్వాంటం కంప్యూటర్ రింగ్ వర్క్ షాప్ మొదలైంది ఇది ఆరు రోజులపాటు ఉంటుంది భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా క్వాంటం కంప్యూటర్లను తీసుకు రావాల్సిన ఉద్దేశంతో వివిధ కంపెనీలు అయినా ఐబీఎం, గూగుల్. మైక్రోసాఫ్ట్ లాంటివి క్వాంటం కంప్యూటర్లను తయారు చేయడానికి కావాల్సిన ఉద్యోగాలను కల్పించడానికి ఈ క్వాంటం కంప్యూటరింగ్ వర్క్ షాప్ ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమానికి అధ్యక్షతను వహించిన డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ కుమారగుప్త తెలియజేశారు. ఈ క్వాంటం కంప్యూటర్ వర్క్ షాప్ 6 రోజులపాటు వివిధ త్రిబుల్ ఐటీ ప్రొఫెసర్ ఐబీఎం సైన్టిస్టులు ఇండస్ట్రీ ఎగ్జామ్స్ లలో ఇచ్చే ట్రైనింగ్ లను సద్వినిగం చేసుకోవాలని ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సంద్ర విద్యార్థులను ఉద్దేశించి ఆన్లైన్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మొదట త్రిబుల్ ఐటీ థార్వర్డ్ నుండి ప్రొఫెసర్ అశ్విన్ బాబు క్వాంటం ఫిజిక్స్ , క్వాంటం కంప్యూటర్ రింగ్ లపై పరిచయం అనేపరిచయం అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు తర్వాత ఐబీఎం రీచర్చి సెంటర్స్ అయినా డాక్టర్ రీతాజిత్ మంజుధర్ ఏరా ఆఫ్ క్వాంటం యు టిలిటీ అనే అంశంపై ప్రసంగించారు బుధవారం చివరగా క్వాంటం కం ప్యూటర్ మీద డాక్టర్ జ్ఞాన్ యలా విద్యార్థులకు రీసెర్చ్ స్కాలర్లకు, అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ప్రోగ్రాం మరో ఐదు రోజుల పాటు కొనసాగుతుంది.ఈ కార్యక్రమానికి 200 మంది పైగా విద్యార్థులు అధ్యాపకులు హాజరై శిక్షణను పొందుతున్నారు ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్ గా పరిపాలన అధికారి డాక్టర్ పెనుకొండ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ డొంకర్, డాక్టర్ రత్నకుమారి, డాక్టర్ సుధాకర్ రెడ్డి, భాస్కరయ్య, డాక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి వ్యవహరించారు.



## వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై
# నెలబల్లిలో అవగాహన సదస్సు





**పెళ్లకూరు– సూర్యవాస్తవం, డిసెంబర్ 03:** ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ శాఖ అధికారులు పెళ్లకూరు మండలంలోని నెలబల్లి గ్రామంలో వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. నాయుడుపేట ఉపవిభాగ వ్యవసాయ అదనపు సంచాలకుడు ఎం. నాగార్జునసాగర్ ఈ సదస్సును నడిపించారు. మండలంలో ప్రస్తుతం 15 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని తెలుపుతూ, నారుమడిలో నారు వేయడానికి వారం ముందుగా ఒక కిలో కార్బోఫ్యూరాన్ గుళికలు వేయడం, నీరు నిలకట్టిన వారం తర్వాత నారును నాటడం వల్ల కాండం తొలుచు పురుగును సమర్థంగా అరికట్టవచ్చని ఆయన సూచించారు. అదేవిధంగా వాట్ల సమయంలో డీపీఏ, యూరియా వంటి ఎరువులను సరైన మోతాదులో వాడాలని రైతులకు సూచించారు.తిరుపతి వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆర్ఏ ఆర్ఎస్ శాస్త్రవేత్త భార్గవరామిరెడ్డి భూసారాన్ని బట్టి జీవ ఎరువుల వినియోగం, రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఆజోల్లా, అజోటోబ్యాక్టర్, అజో స్పిరిల్లం వంటి జీవ ఎరువులను వినియోగించడం వల్ల సాగు ఖర్చులు తగ్గుతాయని వివరించారు. అలాగే సూడోమోనాస్, వేపపిండి, వేపనూనె వంటి జీవ నియంత్రణ పద్ధతులు పంట ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. మండల వ్యవసాయాధికారి చి. విజయభారతి అధిక యూరియా వినియోగం వల్ల కలిగే నష్టాలు, నానో యూరియా వినియోగం వల్ల లభించే ప్రయోజనాలను రైతులకు వివరించారు. జీరో బడ్జెట్ నేచర్ ఫార్మింగ్ జెడ్ బి ఎం ఎఫ్ పద్ధతి, ప్రకృతి వ్యవసాయం వల్ల నేల సారానికి, ప్రజల ఆరోగ్యానికి కలిగే మేలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిపుణుల సూచనలను శ్రద్ధగా ఆలకించారు.

# ప్రకృతి ఎరువులు వాడితే పంట లాభదాయకం



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** ప్రకృతి ఎరువులు వాడితే పంట ఎంతో లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటల లాభదాయకతను పెంపు సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతుల పంటలు సాగు చేస్తే పంట దిగుబడులు వస్తాయన్నారు. ప్రస్తుతం రబీ సీజన్లో సాగు చేసే పంటల యాంత్రికరణ పద్ధతులతో సాగు చేయాలన్నారు. అలాగే సాగుకు ముందు విత్తన శుద్ధి సాగునీటి నిర్వహణపై ప్రతి రైతు విస్తృతంగా సూచనలు పాటించాలన్నారు. పంట రక్షణలో ఉపయోగించే కొత్త సాంకేతిక పద్ధతులు పురుగు వ్యాధుల సమగ్ర నిర్వహణ పోషక నిర్వహణ పద్ధతులు పాటించాలన్నారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారి సింధు మాట్లాడుతూ పంటల ప్రోత్సాహం నర్సరీ మొక్కల నాణ్యత తక్కువ నీటితో బిందు సేద్యం ద్వారా మామిడి తోటలను బ్రతికించుకోవచ్చు అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ షపినాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయంపై పంచ సూత్రాలు అమలు చేస్తున్నారని రైతులు వీటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్నదాత సుఖీభవ సబ్సిడీ విత్తనాలు పంటల భీమా ఆర్ఎస్కే ద్వారా అందిస్తున్న సేవలను రైతు సత్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రాజకుమారి రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రాయచోటిలో జరిగే కృతజ్ఞత అభినందన సభను జయప్రదం చేయండి



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 3 :** నేడు రాయచోటిలో జరిగే కృతజ్ఞత అభినందన సభను జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర రోడ్డు రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉప సంఘం కమిటీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డకి కృతజ్ఞతలు తెలిపేందుకు రాయచోటి కృతజ్ఞత సభకు తరలిరావాలని ఆయన మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉదయం9 గంటలకు చెక్ పోస్ట్ శివాలయం నుండి బంగ్లా వరకు మంత్రి సోదరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి టిడిపి కార్యకర్త హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అనధికారిక నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం

**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 3 :** వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లి గ్రామపంచాయతీలో అనుమతి లేకుండా నిర్మించిన అనధికార నిర్మాణాలను క్రమబద్ధరించు కోవాలని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ కృష్ణసింగ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ఈనెల 12న జీవో జారీ చేసిందన్నారు. 120 రోజులలోగా www.bps.ap gov.inలో లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మంగళవారం అన ధికార నిర్మాణాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏపీఓ కృష్ణా సింగ్, డెవలప్మెంట్ ఆఫీసర్ ఏ. నాగభూషణ్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ ఎస్. సుమీయ నిహాల్ పాల్గొన్నారు.అలాగే గ్రామ పంచా యతీ పరిధిలోని అనధికార లేఔట్లు క్రమబద్ధీకరణ గడువును 23 జనవరి 2026 వరకు పొడిగించినట్లు ఏపీవో కృష్ణ సింగ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.

## వైయస్ కుటుంబం
# దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ

**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** పులివెందుల ప్రాంతానికి వైఎస్ కుటుంబం ఎనలేని సేవలు అందించి ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాకరాపుంలోని విజేత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో మానసిక దివ్యాంగులపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకొనేందుకు విజేత విభిన్న ప్రతిభా వంతుల పాఠశాలను ఏర్పాటు చేసి ఉచితంగా సేవలందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. వైఎస్ భారతీరెడ్డి ఇంతగొప్ప మనస్సున్న మనిషిగా కొనియాడారు. ఇక్కడి వచ్చాక ఆమె మీద ఉన్న గౌరవం మరింత పెరిగిందన్నారు. ఆమె గురించి మాట్లాడే వారు ఒక్కసారి ఇక్కడి వచ్చి ఆమె గురించి తెలుసుకుంటే తెలుస్తుందన్నారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు, వారిపై తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయం అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## మహాలక్ష్మి నగర్ గిరిజన వాసులకు
# తక్షణ సహాయం అందించాలి
### - సిఐటియు, సిపిఎం డిమాండ్



**నాయుడుపేట- సూర్య వాస్తవం, డిసెంబర్ 03:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి నగర్ గిరిజన కాలనీ, దేశమ్మగుంట గిరిజన కాలనీ వాసుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు షేక్ అబ్దుల్లా, సిపిఎం నాయకుడు శివకవి ముకుందా కోరారు. బుధవారం వారు రెండు కాలనీల్లో పర్యటించి గిరిజనుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. భారీ వర్షాలు, దిత్వా తుఫాను ప్రభావంతో పూరి గుడిసెలు కూలిపోవడం చూసి వెంటనే తాసిల్దార్‌కు ఫోన్ చేసి పరిస్థితులను వివరించారు. వర్షాల కారణంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున అత్యవసర సహాయం అందించాలని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

గిరిజనులకు పక్కా ఇళ్లు కట్టివ్వడం, రోడ్లు-డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం, పూరి గుడిసెలు కూలిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. వారి వెంట సిఐటియు నాయకులు మస్తాన్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తుపాను విపత్తులో ప్రజలకు అండగా
# తీర గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే





**పెళ్లకూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 03:** దిత్వా తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ బుధవారం తీర మండలాల్లో పర్యటించి పరిస్థి తులను ప్రత్యక్షంగా పరిశీలించారు. విలేకరులతో మాట్లాడుతూ "ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడుతున్నారో అక్కడికే వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాం. ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుంది" అని తెలిపారు. ఎమ్మెల్యే విజయశ్రీ వాటంబేడు, కుప్పం, కాదులూరు ప్రాంతాల్లో పంట పొలాలు, చెరువులు, బ్రిడ్జులు, రహదారులపై వర్షాల ప్రభావాన్ని పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ఎలాంటి విఘాతం ఉండకూడదని అధికారులకు సూచించారు. అవసరమైన ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.తదుపరి సూళ్లూరుపేట పట్టణంలోని బాపూజీ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే, అక్కడ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు డ్రైనేజీ కాలవలు, రోడ్ల లోపాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత శాఖలకు ఎమ్మెల్యే సూచనలు ఇచ్చారు. పంట నష్టాలపై సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారుల బృందం పాల్గొన్నారు.

## కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్
# కార్గో హ్యాండ్లింగ్‌లో రికార్డు
### - సీఈవో జగదీష్ పటేల్

**ముత్తుకూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 03 :** అదాని కృష్ణపట్నం ఓడరేవు భూభాగంలో యాంత్రిక బెర్త్‌లో ఒక రోజులోనే 132800 మెట్రిక్ టన్నుల అత్యధిక పరిమాణాన్ని నిర్వహించడం జరిగింది. ఈ విషయాన్ని యాజమాన్యం తెలిపింది. గతంలో గరిష్టంగా 2025 ఏప్రిల్ 20న 131966 మెట్రిక్టన్నులు నిర్మావహిoచడమైనది.అంతకంటే ఎక్కువ కార్గో హ్యాండిల్ చేయడంతో పోర్ట్ సరి కొత్త రికార్డు నెలకొల్పి నట్లు పోర్ట్ అధికారులు తెలిపారు. ఎకెపిఎల్ సిఇఒ జగదీష్ పటేల్ ఈ యొక్క బృందాన్ని అభినందించినారు. అనంతరం మాట్లాడారు. పారిశ్రామిక రంగం లో ఇంతటి మైలురాయిని సాధించడంలో యాంత్రిక సహాయపడినట్లు సి ఈ ఓ అన్నారు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ నవంబర్ 2025లో అత్యధిక నెలవారీ ఎరువుల సరుకును 0.43 ఎంఎంటీలను విజయవంతంగా నిర్వహించామన్నారు. 2023 సంవత్సరం డిసెంబర్ నెల నందు 0.36 ఎంఎంటీల ఏ అధిక మించినట్లు ఆయన పేర్కొన్నారు.



## బ్యాంకులు ప్రాధాన్యతా రంగాలకు
# ఇచ్చే రుణాలపై దృష్టి సారించాలి

**- జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవన పంటలు, పశుసంవర్ధక రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలి**
**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, డిసెంబర్ 03**
బ్యాంకులు ప్రాధాన్యత రంగాలకు ఇచ్చే రుణాలపై దృష్టి సారించాలని, వ్యవసాయం ఉద్యానవన పంటలు మరియు పశుసంవర్ధక రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ బ్యాంకులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎల్డిఎం ఆంజనేయులు ప్రారంభిస్తూ.... జిల్లాలోని బ్యాంకుల రుణాల మంజూరు ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలు ప్రాధాన్యత రంగాలకు ఇవ్వాల్సిన రుణాలు, కరువు మండలాలకు చేయూత, తదితర అంశాలను జిల్లా కలెక్టర్కు కమిటీ సభ్యులకు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లా కాబట్టి బ్యాంకులు వ్యవసాయం మరియు ఉద్యానవన పంటలకు ఇచ్చే రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలని ఆదేశించారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు ప్రాధాన్యత రంగాలకు ఇవ్వాల్సిన రుణాల లక్ష్యాలు చేరుకోవడం లేదని తప్పనిసరిగా ప్రాధాన్యత రంగాలకు ఇవ్వాల్సిన రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు అన్నమయ్య జిల్లా పర్యటనలో ప్రజల నుండి తీసుకున్న విజ్ఞప్తులలో ముఖ్యమైనది బ్యాంకుల రుణాలు తక్కువగా ఉండడం అని పేర్కొన్నారు. ఇల్లు కట్టుకోవడానికి చాలామంది పేదలు బ్యాంకుల నుండి కాకుండా ప్రైవేటు వ్యక్తుల నుండి రుణాలు తీసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని బ్యాంకులు దీనిపై దృష్టి సారించాలన్నారు. ఆర్థిక అక్షరాస్యతలో సైబర్ నేరాలను చేర్చాలని ఆదేశించారు. డిసెంబర్ 17 నాటికి బ్యాంకులు తమ వద్దనున్న ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం దరఖాస్తులను ముద్ర యోజన రుణాల దరఖాస్తులను విశ్వకర్మ యోజన రుణాల దరఖాస్తులను ప్రధానమంత్రి సూర్య బిజిలి యోజన ప్రాసెస్ చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన లో రైతులకు రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం ఆంజనేయులు వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ
### - జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన నిర్వహిస్తున్న పోలీసులు
### - జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల





**నెల్లూరు - సూర్య వాస్తవం, డిసెంబర్ 03:** జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపకల్పన. జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో , యువతతో సమావేశం నిర్వహిస్తున్న నెల్లూరు పోలీసులు.అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు, బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తున్న నెల్లూరు పోలీసులు.గ్రామాల్లో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది.ఇసుక, మద్యం, గంజాయి ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని సూచన.ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా. చెడునడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్నవారికి పోలీస్ అధికారుల కౌన్సిలింగ్ నిర్వహణ.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారుల హెచ్చరిక.ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కి తెలపగలరు.

## రైతన్నా మీ కోసం కార్యక్రమంలో
# ఏపీ సీడ్స్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి





**డోన్ -సూర్య వాస్తవం :** ఆదోని నియోజ కవర్గంలో బుధవారం దొడ్డనగేరి గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదోని నియోజకవర్గ అబ్జర్వర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడ్స్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు, కూటమి ప్రభుత్వం, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, .ప్రభుత్వం నుంచి మద్దతు వంటి ఐదు విధానాలతో కూటమి ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రం అభివృద్ధి కోసం పాడి రైతులకు అండగా నిలు స్తుందని. సంపద సృష్టి జరగడానికి పెద్ద ఎత్తున పెట్టుబడును ఆకర్షించడం జరుగుతుందని. సూపర్ సిక్స్ హామిల్లో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తెచ్చి సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు, రాష్ట్ర కురువ కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప , రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి రైతులు, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ స్టోర్లను పర్యవేక్షించిన జనసేన
# పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** రేషన్ దుకాణాల పై అందిన పర్యాదు మేరకు వేంపల్లె లో పలు రేషన్ స్టోర్లని పర్యవేక్షించిన జనసేన పులి వెందుల సమన్వయ కర్త డాక్టర్. హరీష్, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నాణ్యమైన నిత్యా వసరం వస్తువులని పంపినికి పూనుకుందని, కానీ కొన్ని చోట్ల పంపిణీలో తూకం తక్కువ ఇస్తున్నారని వచ్చిన పిర్యాదు మేరకు, పలు రేషన్ దుకాణాలను పర్యవేక్షించిడం జరిగిందని, పులి వెందుల నియోజ కవర్గంలో ఎక్కడ ప్రజలకు తూకంలో అవకతవకలు జరిగిన సహించేది లేదని, పౌరసరఫరా శాఖ మంత్రి నాదెంలా మనోహర్ సమిష్టింగా అన్యాయానికి చోటు లేకుండా పరిశీలుస్తున్నారని ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది కలిగితే, జనసేన పులివెందుల నియోజకవర్గ కార్యాలయానికి పిర్యాదు చైయలని తెలిపారు. ప్రజలకు అందుతున్న చెక్కర, రాగులు, జొన్నలు, నూనె వంటి ప్రతి వస్తువులు కూడా పరిసీలించారు, పులివెందుల నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతి రేషన్ స్టోర్ ని సందర్శిస్తాం అని ఎక్కడ అవక తవకలు జరిగిన సత్వరం ఆ యొక్క స్టోర్ పై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలపడం జరిగింది, రేషన్ దుకాను దారులు, గత కొన్ని నెలలుగా వారికీ రావాల్సిన కమిషన్ రావటం లేదని, ఇంచార్జి దృష్టికి తీస్కోరావడం జరిగింది, వాటికీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వర చర్యలకు పూనుకుంటామని తెలిపారు.

# కాపులూరు జెడ్పీ హైస్కూల్‌లో వర్షపు నీటి ముట్టడి
### - విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు





**నాయుడుపేట- సూర్య వాస్తవం, డిసెంబర్ 03:** దిత్వా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాయుడుపేట మండలంలోని కాపులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలదిగ్బంధంలో చిక్కుకుంది. పాఠశాల ఆవరణలో భారీగా వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు నిత్యకృత్యాల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ కాలంలో నాడు-నేడు పథకం కింద తరగతి గదుల నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల ప్రస్తుతం పరిస్థితులు మరింత క్లిష్టతరమయ్యాయి. తాత్కాలిక గదుల్లో పాఠాలు చెప్పాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్య పరిష్కారానికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చొరవ చూపించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. పాఠశాల ఆవరణలోని నీటిని తొలగించి, మట్టి తోలించి చదును చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అదనపు గదుల నిర్మాణ పనులు పూర్తి చేయించాలని వారు కోరుతున్నారు. స్థిర పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతన్న-మీకోసం
# కార్యాచరణ ప్రణాళికపై గ్రామసభలు



**నంబులపూలకుంట- సూర్యవాస్తవం, డిసెంబర్ 3:** మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో అధికారులు నాయకులు రైతుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు నంబులపూలకుంట మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో మండల పర్యవేక్షణ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో గ్రామ సభలు నిర్వహించి ముఖ్యమంత్రి ప్రతిపాదించిన ఐదు పంచ సూత్రాలైనటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు మొదలగు అంశాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధికారులు ఆయా గ్రామసభల్లో మాట్లాడుతూ 90% సబ్సిడీ ద్వారా బిందు సేద్యం, సబ్సిడీపై విత్తనాలు, ఉద్యాన రైతులకు చేయూత, పొలం పిలుస్తోంది, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యాంత్రికరణ, పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం మొదలగు పథకాలపై రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. గ్రామ సభ తర్వాత ప్రగతిశీల రైతులతో కలిసి మూడు పంటల సీజన్ల( రబీ2025-26, ఖరీఫ్2026, రబీ2026-27) కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ కార్యక్రమంలో మండల పర్యవేక్షణ అధికారులు తాసిల్దార్ దేవేంద్ర నాయక్, వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో పార్థసారథి ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి తో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రగతిశీల రైతులు, ఎఫ్ పి ఓ లు, ఎస్ హెచ్ జి లు మరియు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి

- కమిటీ సభ్యులే వైకాపాకు ఒక పెద్ద సైన్యం
- వైయస్సార్ జెండా పేదోడికి అండదండ
- గలాటలు చేసే వారికి గన్‌మెన్లు
- అవగాహన సదస్సులు - ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 3థ** కమిటీ సభ్యులే వైకాపాకు ఒక పెద్ద సైన్యం అని, వైయస్సార్ జెండా ప్రతి ఒక్కరికి అండదండగా ఉంటుందని, గలాటలు చేసే వారికి కూటమి ప్రభుత్వం గన్మెన్లను ఇస్తుందనిఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డు సమీపంలో ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో గ్రామ, వార్డు కమిటీల నియామక అవగాహన సదస్సు కార్యక్రమాన్నినిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక మహిళకు డబ్బులు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఏడు మండలాలలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను మాత్రమే కమిటీల్లోకి తీసుకోవాలని తెలిపారు. ఇప్పటిదాకా పార్టీ ప్రజల్లో ఉందంటే అందుకు దివంగత నేత వైఎస్ రాజశేఖ రరెడ్డి ఆశీస్సులు, ప్రజల్లో వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఉన్న తిరుగులేని అభిమానం, కార్యకర్తల రెక్కల కష్టమే కారణాలని తెలిపారు. కమిటీల ఏర్పాటు ఈనెల 19




కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యమైన నాయకులు షెడ్యూలు చేసుకుని గ్రామాల్లో తిరిగి రచ్చబండ పెట్టి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలన్నారు. కూటమి నాయకులు దద్దమ్మల్ల పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవడం అది ఒక గెలుపేనా అన్నారు. జరగబోయే ఎన్నికల్లో మనం ఏమిటో మన పార్టీ అంటే ఏమిటో ఈ కూటమి నాయకులకు చూపించాల్సిన అవసరం ఆసన్నమైంది అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే కార్యకర్తలు ముందు పెట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తారన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని అని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 21వ తేదీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు నాటికి కమిటీలు అన్ని పూర్తి కావాలన్నారు. కూటమి నాయకులు ఎన్ని కుట్రలు పండిన వచ్చే ఎన్నికల్లో మన సత్తా ఏమిటో చూపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. జడ్పిటిసి ఎన్నికల్లో గుండాలను, పోలీసులను, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని గెలవడం జరిగిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో ఇలాంటివన్నీటిని తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజ్ కట్టించి వాటిలో ఐదు పూర్తి చేయడం జరిగిందన్నారు. పులివెందులలో మెడికల్ కాలేజ్ లోని పరికరాలు తరలిస్త ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు.

### పంచ సూత్రాల అమలుతో

# రైతులకు వ్యవసాయంలో లాభసాటి

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**అన్నమయ్య బ్యూరో– సూర్యవాస్తవం, డిసెంబర్ 03** పంచ సూత్రాల అమలుతో రైతులకు వ్యవసాయం లాభసాటి అవుతుందని, అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం వీరబల్లి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రైతులతో పలు అంశాలపై చర్చించి వారి సమస్యలను, సలహాలను తెలుసుకుని అధికారులకు దిశా నిర్దేశం చేసి వీటికి సంబంధించిన ప్రణాళికలను తయారు చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న ఐదు సంవత్సరాలలో రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 'పంచ సూత్రాల' లక్ష్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వాల మద్దతు అందించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రైతుల కోసం అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 రైతుల ఖాతాల్లో రూ.6, 310 కోట్లు జమ చేయడం జరిగిందని 90% సబ్సిడీపై 'బిందు సేద్యం ద్వారా రైతులకు రూ.1,654 కోట్ల లబ్ధి చేకూరిందని, రైతులకు సబ్సిడీపై మేలైన విత్తనాలు, ఎరువుల పంపిణీ చేయడం జరిగిందని, కాలువల పూడికతీత, సకాలంలో నీటి విడుదల, వాననీటి సంరక్షణ, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందేలా 'మెరుగైన సాగునీటి విధానం' ఈ ప్రభుత్వం చేపడు తున్నదని, ద్వారా రైతుల దగ్గర నుండి పంటను కొనుగోలు చేసి ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపార జీల్లాలోని రైతులందరూ ఈ వర్క్ షాప్ ద్వారా తమ అభిప్రా యాలను తెలియజేస్తూ రాబోయే ఖరీఫ్, రబీ సీజన్లో పండించే పంటల దృష్టిలో ఉంచుకొని తమ అభిప్రా యాలను తెలపాలని అన్నారు. అలాగే జిల్లాలో రైతు లందరూ ఆయిల్ ఫామ్ వైపు ముగ్గు చూపాలని తద్వారా అధిక లాభాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.

పశుసంవర్ధక శాఖ, ఆర్ ఎస్ కే సిబ్బంది పాడి పశువులకు, గేదలు కావలసిన వారి జాబితాను తయారు చేయాలని, వాటిని సబ్సిడీపై మహిళల పేరుతో లోన్ లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తద్వారా పాలు దిగుబడి పెరిగి రైతులకు ఆదాయం వచ్చేందుకు వీలవుతుందని అన్నారు.విరబల్లి మండలం లో మొత్తం 9,188 ఎకరాలు సాగు భూమి ఉందని అందులో మామిడి 5,667 ఎకరాలు, వరి 1100 ఎకరాలు, వేరు శెనగ 350, ఉలవ 750, స్ప్రింక్లర్స్ ద్వారా వివిధ పంటలను 1858 హెక్టార్ల ద్వారా పంటలను పండించడం జరుగుతున్నదని, రైతులు డ్రిప్ ద్వారా పంటలను పండించేందుకు ప్రభుత్వం నుండి సబ్సిడీ కి డ్రిప్ పరికరాలు అందించాలి కోరారు. రాబోయే రోజులలో ఆయిల్ ఫార్మ్ సాగులో, ఇతర పంటలలో రైతులకు మంచి లాభాలు ఉన్నాయని వాటివైపు రైతులు కుడా మొగ్గ చూపి సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ ప్రాంతంలో మామిడి రైతులు ఎక్కువగా ఉన్నందున కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని రైతులు కోరగా జిల్లా కలెక్టర్ రైతులు ముందుకు వచ్చి అందరు రైతులు సంఘంగా ఏర్పడి కోల్డ్ స్టోరేజ్ నిర్మించుకునే విధంగా చూడాలని ప్రభుత్వం ద్వారా సహాయ సహ కారాలు కూడా అందించడం జరుగు తుందని తెలిపారు. మండలంలో ఉన్న అందరు రైతులకు పి.ఎం.కిసాన్ పథకం లబ్ది చేకూరే విధంగా ప్రణాళికలు తాయారు చేసుకోవాలన్నారు. గంగనేరు ప్రాజెక్టు నుండి వంగి మలకు వచ్చే కాలువ పుడిక తీసే పనులు పూర్తి చేసి దాదాపు 1100 ఎకరాలు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఖాజాబి, మండల అభివృధి అధికారి గౌస్ పీర్, మండల వ్యవసాయ శాఖ అధికారి స్వాతి, మండల ఉద్యానవన శాఖ అధికారి వనిత, ఇరిగేషన్ఎ.ఈ,రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇరుముడి కార్యక్రమంలో టీడీపీ నేతలు

**సింహాద్రిపురం – సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** టీడీపీ యువ నాయకుడు సాయి తండ్రి అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొని అయ్యప్ప దీక్షా యాత్ర సుఖమయం కావాలని సంఘీభావం తెలియ జేశారు. బుధవారం ఉదయం స్థానిక కోతి సమాధి వద్ద గల అయ్యప్ప ఆలయంలో మండల కాలం దీక్షను పూర్తిచేసుకుని శబరిమల యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా గురు స్వామి ఆశీస్సులతో ఇరుముడి కట్టుకొని అయ్యప్ప కొండకు వెళ్లే శుభ సమయంలో టిడిపి నేత తుగుట్ల మధుసూదన్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, విశ్వనాథరెడ్డి ముబ్బుచింతలపల్లి నారాయణరెడ్డి, , ఇతర కార్యకర్తలు పాల్గొని అయ్యప్ప దీక్షకు సంఘీభావం తెలిపారు.



## ఎమ్మెల్యే కందికుంటకు సీపీఐ నాయకుల వినతి

**గాండ్లపెంట– సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** మండల కేంద్రంలోని రెక్క మాను గ్రామం పర్యటనలో ఉన్న ఎమ్మెల్యేకు సిపిఐ మండల నాయకులు ఐదు రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ తమ డిమాండ్లను వినతిపత్రం రూపంలో ఎమ్మెల్యేకి సమర్పించామని దీనిపై ఆయన స్పందించాలని వారు కోరారు.

**సిపిఐ పార్టీ తరపున డిమాండ్స్**

1. మండల వ్యాప్తంగా ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించాలి.
2. వ్యవసాయ రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలను రైతులకు అందించాలి.
3. హంద్రీనీవా కాలువ నీరు గాండ్లపెంట మండలానికి అందేలా చర్యలు చేపట్టాలి.
4. కదిరి రాయచోటి ప్రధాన రహదారి మరమత్తులు వేగంగా జరుగుతున్నాయి కాకపోతే మండల కేంద్రంలోని మునగలవారిపల్లి రోడ్డు నుండి ఆర్ డి టి ఆఫీస్ వరకు రోడ్డు అధ్వానంగా ఉందని అదేవిధంగా రెక్కమాను గ్రామంలో ప్రధాన రహదారి గుంతల మయమైందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.
5. కదిరి నుండి గాండ్లపెంట ఎన్‌పీ కుంట రాయచోటి మీదుగా తిరుపతికి బస్సు సర్వీసులను పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు శ్రీరాములు నాయుడు, రెడ్డప్ప ,వెంకటేష్ నాయక్ ,రామాంజులు, బయమ్మ, తిమ్మయ్య నాయుడు, వెంకటప్ప, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు



**గాండ్లపెంట– సూర్య వాస్తవం, డిసెంబర్ 3 :** మండలంలోని కటారుపల్లి ప్రైమరీ స్కూల్‌లో భవితా కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారులు కృష్ణా నాయక్ మరియు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగపిల్లల పట్ల తల్లిదండ్రుల బాధ్యత, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవితా కేంద్రం నందు పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రభుత్వం వీరికి అందిస్తున్న ప్రోత్సాహకాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కటారుపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సురేష్ పిల్లలకు వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులు పిల్లలకు వారి తల్లిదండ్రులకు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది. తర్వాత వివిధ పోటీలలో పాల్గొన్న పిల్లలకు బహుమతులుగా స్టీల్ బాక్సులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ గాండ్లపెంట ప్రదోనపాధ్యాయులు ప్రసాద్ , ఉపాధ్యాయులు ముంతాజ్, పిటిఎం, శ్రీనివాసులు, జడ్.పి.హెచ్.ఎస్, మల్ల మీద పల్లి ప్రధానో పాధ్యాయులు హైదరవలి, మోడల్ ప్రైమరీ స్కూల్ గాండ్లపెంట ప్రధానో పాధ్యాయురాలు లక్ష్మీదేవి ప్రత్యేక పిల్లల ఉపాధ్యాయులు భారతి, దేవానంద్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## డ్రిప్ పైప్, పరిశుభ్రతపై అవగాహన సదస్సు






**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఐదు రోజుల కార్యక్రమాలు ఆంధ్ర ప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపస్లో నిర్వహించబడాయి ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోటేశ్వరి మార్గదర్శికంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాఠశాల విద్యార్థులకు సైన్స్ ప్రాజెక్టుల తయారీ సహాయం చేశారు క్యాంపస్లో డ్రిప్ పై వ్యవస్థ అమర్చడంలో, పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సేవా కార్యాక్రమాలను పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, సిబ్బంది అభినందించారు.

## వైకాపా కార్యకర్తకు ప్రముఖుల పరామర్శ



**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 3:** వైకాపా కార్యకర్త రవిని వైకాపా ప్రముఖులు బుధవారం ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. పులివెందుల నగిరిగుట్టకు చెందిన వైకాపా కార్యకర్త రవి ఇటీవల అనారోగ్య కారణాలతో శస్త్ర చికిత్సల అనంతరం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా విషయం తెలుసుకున్న మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, పద్మనాభ రెడ్డి మరియు నాగేష్ తదితరులు రవి నివాసానికి వెళ్లి పరామర్శించి అధైర్య పడవద్దని అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )